


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక




సంపుటి: 01 సంచిక : 251. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ మంగళవారం.24.06.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## బనకచర్లపై వెనక్కితగ్గం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ”గోదావరి నదిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో వెనక్కి తగ్గం. చట్టబద్ధంగా రాష్ట్రానికి రావాల్సిన ఒక్క నీటి చుక్కను కూడా వదిలిపెట్టం. ఈ మేరకు జులై మొదటి వారంలో కేంద్రం వద్ద జరిగే చర్చల్లో బలమైన వాదనలు వినిపించాలి” అని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయిం చింది. అలాగే కాళేశ్వరం అవినీతిపై ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ అడిగిన సమాచారాన్ని నిర్దేశిత గడువులోగా అందించేందుకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. అనేక అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆ వివరాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి మీడియాకు వివరించారు. గత బీఆర్ఎస్ సర్కార్ 2016లో అపెక్స్ కమిటీలో 400 టీఎంసీలను లిఫ్ట్ చేయడానికి ఏపీకి అనుమతి ఇచ్చిందనీ, వాస్తవాలను పక్కన పెట్టి బనకచర్ల బంకను తమ ప్రభుత్వానికి అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారని మంత్రులు చెప్పారు. ఈ ప్రాజెక్టు విషయంలో చట్టపరంగా, న్యాయపరంగా ముందుకెళ్లాలని మంత్రివర్గం నిర్ణయించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై ఈనెల 30లోపు కమిషన్‌కు మినిట్స్‌తో సహా పూర్తి వివరాలు ఇవ్వాలని నిర్ణయించారు. 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా నూతన క్రీడా పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. క్రీడా కోటాలో రిజర్వేషన్లు పెంచాలని, క్రీడాకారులను ప్రోత్సహించేలా పారితోషికాలు ఇవ్వాలని నిర్ణయించారు. చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ., మేర త్రిబుల్ ఆర్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంగళవారం నాటికి రైతులందరికీ రైతుభరోసా పూర్తవుతుందనీ, 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల మొత్తాన్ని రైతులకు అందజేశామని మంత్రులు తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద రైతుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నామని మంత్రులు తెలిపారు. అలాగే అన్ని మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బనకచర్లపై చర్చలకు ఏపీ సీఎం చంద్రబాబునాయుడిని ఆహ్వానించాలనే అంశం మంత్రివర్గంలో ప్రస్తావనకు రాలేదని సమాచారం. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాలను




నవంబర్ 9న ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర విభజన చట్టంలోని అంశాలను పరిష్కరించేందుకు గతంలో రెండు రాష్ట్రాల ఉన్నతాధికారులతో రెండు కమిటీలను ఏర్పాటు చేశారనీ, ప్రస్తుతం ఆ కమిటీల స్థాయిలో చర్చలు జరపాలని మంత్రివర్గం నిర్ణయించింది. అలాగే ప్రతి నెలా రెండు సార్లు మంత్రివర్గ సమావేశం జరపాలని తీర్మానించారు. కేంద్ర ప్రభుత్వ నిర్దేశిత విజన్ 2047 కు అనుగుణంగా రాష్ట్రం ప్రభుత్వం తన లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ముందుకెళ్లాలనీ, దానికోసం సలహా మండలి ఏర్పాటు చేయాలని మంత్రివర్గంలో నిర్ణయించారు. డిసెంబరు 9న తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీని ఆవిష్కరించాలని నిర్ణయించారు. మహబూబ్‌నగర్‌లో బాసర త్రిబుల్‌ఐటీ క్యాంపస్ ఏర్పాటు, హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ క్యాంపస్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు వివరించారు. క్యాన్సర్‌పై అవగాహన కోసం ఆ రంగంలో ప్రముఖ వైద్యులు నోరి దత్తాత్రేయుడిని సలహాదారుగా నియమించాలని నిర్ణయించారు. సంగారెడ్డి జిల్లాలో రెండు కొత్త మున్సిపాల్టీలు ఏర్పాటు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ అప్‌గ్రేడ్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికల అంశం కోర్టు పరిధిలో ఉందనీ, కోర్టు తీర్పు ప్రకారం నడుచుంటామని తెలిపారు.

## రైతులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖీ

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : వానాకాలం 2025 కి సంబంధించి పంట సాగు కై పెట్టుబడి సాయాన్ని రైతు భరోసా పథకం ద్వారా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలో జమ చేసిన సందర్భంగా మంగళవారం రేపు సాయంత్రం 6 గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు పండుగ వాతావరణం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు రైతు వేదిక వద్ద ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు నోడల్ అధికారులు గా మండల స్థాయి అధికారులు నియమించి రైతు వేదికల వద్దకు ప్రజాప్రతినిధులు రైతులు చేరుకునేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్ నుండి రైతులతో ముఖాముఖి నిర్వహించే కార్యక్రమానికి

తెలంగాణ రాష్ట్రం లో రేపటి తో రైతుభరోసా. పథకం విజయవంతంగా పూర్తి అవుతున్న సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రైతులతో రైతునేస్తం రైతువేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రేపు అనగా 24-06-25 6:00 గ 0??మాట్లాడుతారు ఈ కార్యక్రమానికి గాను జిల్లాలోని 49 రైతు నేస్తం రైతువేదికల లో జరుపబడును ఈ సందర్భంగా ప్రతి రైతువేదిక కు ఒక నోడల్ అధికారిని ని నియమించారు 300 మంది రైతులను తగ్గకుండా పండగ వాతావరంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గారు ఆదేశించారు అదేవిధంగా అందరూ ప్రజా ప్రతినిధులను ఇట్టి కార్యక్రమానికి ఆహ్వానించాలి అని నోడల్ అధికారులకి ఆదేశాలు జారీ చేశారు




## నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రైతు భరోసా విజయోత్సవ సభను మంగళవారం హైదరాబాద్‌లోని సచివాలయం ఎదురుగా ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ఆవరణలో సాయంత్రం ఆరు గంటలకు నిర్వహిస్తున్నామనీ, రైతులనుద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతారని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రికి కృతజ్ఞతాపూర్వకంగా ప్రజా ప్రతినిధులు రైతులతో కలిసి వారి వారి నియోజకవర్గాల్లో, మండలాల్లో, గ్రామాల్లో పెద్దఎత్తున పాల్గొని ఈ రైతుపండగను విజయవంతం చేయాలని కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయం ఎదుట నిర్వహించే సభకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన పరిశీ లించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సభలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు పాల్గొం టారని తెలిపారు. తెలంగాణ రైతులను రాజులుగా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని నొక్కి చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం తొలకరికి ముందు గానే రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లోనే 67.01 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.8,284.66 కోట్లు జమ చేశామన్నారు. రేపటిలోగా మిగతా వారి ఖాతాల్లోనూ డబ్బులు పడతాయన్నారు. సాగులో ఉన్న ప్రతి ఎకరాకూ రైతు భరోసా చెల్లిస్తున్నామని తెలిపారు. ఇంత తక్కువ వ్యవధిలో పూర్తికావడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమమని చెప్పారు. అందుకే రైతుల సంతోషాలు పంచుకో వడం కోసం రైతు నేస్తం వేదిక ద్వారా మంగళవారం విజయోత్సవ సభ నిర్వహిస్తున్నామన్నారు. యూపీఏ హయాంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ. 70 వేల కోట్ల రుణమాఫీ జరిగితే ..తెలంగాణలో ఇప్పుడు కాంగ్రెస్ సర్కారు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 21 వేల కోట్లు చెల్లించిందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న వడ్లకు మద్దతు ధరపై రూ.500 బోనస్ ఇచ్చామనీ, దీని ద్వారా రైతులు అదనంగా రూ.2 వేల కోట్లు లబ్ధి పొందారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం కొన్నా, కొనకపోయినా%% మార్క్‌ఫెడ్ ద్వారా పండిన ప్రతి గింజనూ తమ ప్రభుత్వం సేకరిస్తోందన్నారు. రైతు భరోసా ద్వారా అందుకున్న నిధులను రైతులు పంట పెట్టుబడులకు వాడుకోవాలనీ, మంచి పంటలు పండించుకోవాలని ఆకాంక్షించారు రైతుల సంక్షేమం కోసం తమ ప్రభు త్వం లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసిందనీ, ఇవేమీ పట్టని ప్రతిపక్ష నాయకులు ప్రభుత్వంపై విమర్శలు చేయ డమే లక్ష్యంగా పెట్టుకున్నారని



విమర్శించారు. మంచి ని గ్రహించి దురుద్దేశంతో చేసే విమర్శలు మానుకో వాలని హితవు పలికారు. సభాస్థలిలో విద్యుత్, తాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు, అధికా రులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమ్మద్ నదీమ్, హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సివి ఆనంద్, అడిషనల్ డీజీ (లా అండ్ ఆర్డర్స్) ఎంఎం భగవత్, ట్రాన్స్పోర్ట్ శాఖ కమిషనర్ సురేందర్ మోహన్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, ఐఅండ్‌పీఆర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, ఉద్యాన శాఖ కమిషనర్ యాస్మిన్ భాష, ఎస్పీడీసీఎల్ ఎమ్‌డీ ముష్రాఫ్ అలీ, వ్యవసాయ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైతుభరోసాకు రూ.513.83 కోట్లు విడుదల

రైతుభరోసా నిధులను మరో రూ.513.83 కోట్లు విడుదల చేసినట్టు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 15 ఎకరాల్లోపు ఉన్న రైతుల ఖాతాల్లోకి రైతుభరోసా నిధులు జమ అయినట్టు చెప్పారు. మొత్తం 67.01 లక్షల మంది రైతుల ఖాతాలలోకి రూ.8,284.66 కోట్ల రైతు భరోసా నిధులు జమ అయినట్టు వెల్లడించారు.

## తెలంగాణవాసులను సురక్షితంగా ఇండ్లకు చేర్చండి : సీఎం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: యుద్ధ ప్రభావిత ప్రాంతాలైన ఇజ్రాయిల్, ఇరాన్‌ల నుంచి స్వదేశానికి తిరిగొస్తున్న తెలంగాణ విద్యార్థులను సురక్షితంగా ఇండ్లకు చేర్చాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మధ్యప్రాచ్యంలో సంఘర్షణ తీవ్రమవుతున్న నేపథ్యంలో ఢిల్లీలోని తెలంగాణ భవన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం బాధిత పౌరులందరికీ సహాయం చేయడానికి కట్టుబడి ఉందని చెప్పారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ, భారత రాయబార కార్యాలయాలు, సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయంతో ఉండి విద్యార్థులు వారి



స్వస్థలాలకు చేరే వరకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇజ్రాయిల్, ఇరాన్‌ల నుంచి ఆదివారం ఢిల్లీకి చేరుకున్న ఆరుగురు విద్యార్థులు తమ సొంతూర్లకు వెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు ఈ సందర్భంగా తెలంగాణ భవన్ అధికారులు తెలిపారు. సోమవారం రాత్రి వరకు మరో ఏడుగురు విద్యార్థులు ఇజ్రాయిల్ నుంచి అమ్మాన్, జోర్డాన్ మీదుగా ప్రయాణించి భారతదేశానికి చేరుకుంటారని తెలిపారు. వారికి ఢిల్లీలో బస ఏర్పాటు చేసి, స్వస్థలాలకు పంపిస్తామని తెలిపారు.

## ఉన్నత విద్య-తెలంగాణ జర్నల్ ఆవిష్కరణ

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ జర్నల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఉన్నత విద్య)ను ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశోధనలు బలోపేతం కావడానికి ఇది మైలురాయిగా నిలుస్తుందని చెప్పారు. ఉన్నత విద్యలో పరిశోధనలు మెరుగవుతాయనీ, అకడమిక్ ఎక్స్‌లెన్స్ ఉంటుందనీ, ఆధారాలతో కూడిన విధానాలు అమలవుతాయని అన్నారు. రాష్ట్రంలో నూతన ఆవిష్కరణలు, విద్యారంగంలో ఉన్న సవాళ్లు, విద్యారంగ భవిష్యత్తుపై దిశానిర్దేశం చేయడానికి



అవకాశముంటుందని వివరించారు. ఉన్నత విద్యలో సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ విద్యను అందించడంలో ఉన్నత విద్యామండలి పాత్ర గురించి ఈ జర్నల్‌లో ప్రచురించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యామండలి వైస్‌చైర్మెన్లు ఇటిక్యాల పురుషోత్తం, ఎస్‌కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

### నర్సాపూర్ జీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు



శ్రీ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జూన్ 23 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి 72 వ వర్ధంతి ని నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా నరేందర్ మాట్లాడుతూజనసంఘ్ ప్రముఖ్ గా ఉన్నప్పుడు కాశ్మీర్ విషయం లో ఏక్ దేశ్ మే దో నిషాన్ దో ప్రధాన్ చెల్లవని వారు ఆమరణ దీక్ష చేశారని ఆయన కృషి వల్లే కాశ్మీర్ భారత్ లో భాగం అయిందని అన్నారు అందుకే వారికి దేశం ఎప్పుడు ఋణపడి ఉంటుందని అన్నారు... ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు బర్కుంట నరేందర్, నాయకులు మిట్టపల్లి రాజేందర్, దత్తురాం, పల్లపు రాజు, మహేష్, విజయ్, రాము, పవన్ లు పాల్గొన్నారు...

## ప్రభుత్వం వెంటనే బెస్ట్ అవైలబుల్ విద్యార్థుల బిల్లులను విడుదల చేయాలి




రవి స్కూల్ ముందర అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్ ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రుల ఆందోళన

నిర్మల్ / జూన్ 23 ( అమృత్ తెలంగాణ న్యూస్ ) జిల్లా ప్రతినిధి. నిర్మల్ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా చదువుతున్న ఎస్సీ విద్యార్థులకు సంబంధించిన మూడు సంవత్సరాల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్ డిమాండ్ చేశారు, విద్యార్థులకు సరియైన విద్య , నాణ్యమైన భోజనం, సౌకర్యవంతమైన వసతి కల్పించాలి అంటే పాఠశాలలకు సంబంధించిన వారికి రావలసిన బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు

## పాస్‌పోర్ట్‌ల వెరిఫికేషన్‌లో తెలంగాణ ఫస్ట్

అమృత్ తెలంగాణ: పాస్‌పోర్ట్‌ల వెరిఫికేషన్‌లో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానాన్ని సాధించినట్టు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి ఎస్.జైశంకర్ నుంచి రాష్ట్ర ఇంటెలిజెన్స్ డైరెక్టర్ జనరల్ శివధర్‌రెడ్డి అవార్డును మంగళవారం అందుకోనున్నారు. దేశంలోనే మొదటిసారిగా పాస్‌పోర్ట్‌ల వెరిఫికేషన్‌కు సంబంధించి వెరీ స్పీడ్ యాప్‌ను రాష్ట్ర పోలీసు శాఖ ప్రవేశపెట్టింది. పాస్‌పోర్ట్‌లు వెరిఫికేషన్ జరిపే యాప్ విభాగంలోని అధికారులు, సిబ్బంది దీని ద్వారా కేవలం మూడ్రోజుల్లోనే అభ్యర్థుల పాస్‌పోర్ట్‌లను క్షుణ్ణంగా పరిశీలించి పాస్‌పోర్ట్ కార్యాలయానికి పంపించటం జరుగుతున్నది. ఈ సందర్భంగా వెరిఫికేషన్ జరుగుతున్న తీరును ఎప్పటికప్పుడు అభ్యర్థికి మెసేజ్‌ల ద్వారా సంబంధిత విభాగం అధికారులు పంపించటమేగాక వారికి ఏవేనీ సందేహాలుంటే వెంటనే తీర్చటం జరుగుతున్నది. కొత్తగా ప్రవేశపెట్టిన ఈ యాప్ కారణంగా పాస్‌పోర్ట్‌ల విచారణ ప్రక్రియ అత్యంత వేగంగా సాగుతున్నదని అధికారులు తెలిపారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మిషన్ పరివర్తన నిషా ముక్త్ భారత్ అభియాన్ జిల్లా లెవెల్ మీటింగ్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సోనాలి చాబ్ర లతో కలిసి సమావేశం నిర్వహించి అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా జిల్లాలో ఈ నెల 20 వ తేదీ నుంచి 26 వరకు నిర్వహిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ నెల 26న అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లలు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో వారం రోజుల పాటు చేపట్టే కార్యక్రమాల విజయవంతానికి చేపట్టాల్సిన చర్యల గురించి కలెక్టర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ జిల్లా ను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను గుర్తించి, వాటి రవాణా, విక్రయాలు, వినియోగం జరుగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాల గురించి ఉన్నత పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఎవరు కూడా పెడదోవ పట్టకుండా భావి పౌరుల భవిష్యత్తును కాపాడాలని హితవు పలికారు. ముఖ్యంగా యువత మత్తుపదార్థాల బారిన పడకుండా అందుబాటులో ఉన్న అన్ని వనరులను వినియోగిస్తూ అంకితభావంతో కృషి చేయాలన్నారు. విద్యా సంస్థల్లో మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేసి అవి క్రియాశీలకంగా పని చేసేలా చూడాలన్నారు. రానున్న రోజుల్లో మాదక ద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద స్థానికంగా ఉండే దుకాణాలపై నిఘా ఉంచాలని సూచించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను తెలిపే సందేశాత్మక వీడియోను అన్ని స్కూళ్ళు, కాలేజీలలో ప్రదర్శించాలని, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేస్తూ ప్రజలను జాగృతం చేయాలన్నారు. ఈ నెల 25 మాదకద్రవ్యాల నియంత్రణ అంశం పై పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించాలని అన్నారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారిని గుర్తించి, ఆ వ్యసనం బారి నుండి బయటపడేలా వారిని డీఅడిక్షన్ కేంద్రాలలో చేర్పించి తగిన చికిత్స జరిపిస్తూ కౌన్సిలింగ్ ఇప్పించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సోనాలి, dwo మిల్కా , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారిచే జారీ చేయనైనదిచేయనైనద

# తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు కలిసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



తెలంగాణ హైదరాబాద్ న్యూస్ హైదరాబాద్ లోని రవీంద్రభారతి లో రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం, పర్యాటక ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా నేతలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి. ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు శ్రీ అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి మాజీ డైరీ చైర్మన్ లోక భూమారెడ్డి,ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖ శ్యామ్ నాయక్ గారు, బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ ఆసిఫాబాద్ నియోజకవర్గ నాయకులు శ్యామ్ నాయక్ భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావ్ పాటిల్ మాజీ జెడ్పి టిసి పత్తి రాజేశ్వర్ రెడ్డి , బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అల్లూరి ప్రఫుల్ చందర్ రెడ్డి, ఇచ్చోడ మండల అధ్యక్షులు ముస్కు నారాయణ రెడ్డి,షేక్ మహబూబ్ గారితో కలిసి శాలువా తో ఘనంగా సన్మానించి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాలు, జిల్లా సమస్యలు వంటి అంశాలపై చర్చించడం జరిగింది.

# నకిలీ పత్రాలు సృష్టించిన కేసులో ఒక్కరిపై రెండు కేసుల నమోదు.

**నిందితుడు సర్వే నెంబర్ 68 నందు లేని పత్రాలు సృష్టించి బాధితునికి అమ్మడం ఒక కేసు.**

**అక్రమంగా తనకున్న మూడు ప్లాట్లను సరిహద్దు పడగొట్టి, నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా ప్రయత్నం చేసిన కేసు రెండవది.**

**నిందితుడు వాకులాభరణం ఆదినాథ్. : రూరల్ సీఐ కె ఫణిదర్**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్

మొదటి కేసు నందు,

బాధితుడు తులసివ స్వామి ఫిర్యాదు మేరకు 2007 సంవత్సరంలో సర్వే నంబర్ 68/59 నందు 83,500 రూపాయలతో ఒక ప్లాట్ ను నిందితుడు వకుళాభరణం ఆదినాథ్ తనకు అమ్మినట్లుగా తెలపగా ఆ ప్లాటు నిజానికి లేనేలేదని, లేని ప్లాటును నకిలీ పత్రాలు సృష్టించి తనకు అమ్మడం జరిగిందని బాధితుడు తెలిపారు అన్నారు. లేని పత్రాలు సృష్టించి అమ్మేడని తెలిసిన వెంటనే బాధితుడు తిరిగి డబ్బులు ఇవ్వమని అడిగినా, నిందితుడు ఎలాంటి సమాధానం లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో బాధితుని ఫిర్యాదు మేరకు ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు అయ్యిందని తెలిపారు.

రెండవ కేసు

చల్లా రవీందర్ అనే వ్యక్తి సర్వే నంబర్ 68 నందు ప్రకాష్ జైస్వాల్ అనే వ్యక్తి వద్దనుండి మూడు ప్లాట్లను 2018 సంవత్సరంలో కొనుగోలు చేయగా, ఈ మూడు ప్లాట్ లను నరేందర్ మరియు వాకులాభరణం ఆదినాథ్ లు కలిసి ప్లాట్లకు ఉన్న సరిహద్దును పడగొట్టి ప్లాట్లకు నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా ప్రయత్నం చేసిన సందర్భంలో వకుళాభరణం ఆదినాథ్ పై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు రెండవ కేసు నమోదు అయిందని తెలిపారు. బాధితులకు అన్యాయం చేస్తూ, మోసం చేస్తూ, బెదిరింపులకు పాల్పడుతున్న విషయంలో జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# జిల్లాలో స్టాప్ డయేరియా'పై అవగాహన కల్పించాలి

## జూన్ 16 నుండి జులై 31 వరకు అవగాహన కార్యక్రమాలు





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ స్టాప్ డయోరియా కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. 'స్టాప్ డయేరియా' జిల్లా టాస్క్ ఫోర్స్ మీటింగ్ పై సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టాప్ డయోరియా కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి అవగాహన కల్పించాలని, ఈ నెల 16 నుంచి జూలై 31 వరకు స్టాప్ డయోరియా కార్యక్రమం జిల్లా అంతటా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఐదేళ్ల వయస్సు ఉన్న పిల్లలను గుర్తించి ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించాలన్నారు. విరేచనాల సమస్యను పరిష్కరించడానికి ఉద్దేశించిన ఈ కార్యక్రమంలో పిల్లలకు ముందు జాగ్రత్తగా ప్రతి ఒక్కరికి రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింక్ మాత్రలను వయస్సుననుసరించి నిర్దేశించిన మోతాదు ప్రకారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమం వల్ల పిల్లల్లో వ్యాధి నిరోదకశక్తి పెరుగుతుందని తెలిపారు. అంతకుముందు జిల్లా వైద్యాధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ టాస్క్ ఫోర్స్ కమిటి లో మెడికల్ హెల్త్, జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్లు, విద్య, ట్రైబల్, పంచాయితీరాజ్, పంచాయితి, సమాచార శాఖ, రూరల్ డెవలప్మెంట్, మున్సిపల్, rws శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ సోనాలి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనదిచేయనైనద

# రైతుల పంట పెట్టుబడి సహాయానికి బాసటగా రైతు భరోసా పథకం

## నేటి వరకు (సోమవారం) 260.80 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : వర్షాకాలం సీజన్ ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా పథకం కింద రైతులకు నిధులు అందజేస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. రైతు భరోసా నిధుల జమ ప్రక్రియ దాదాపు పూర్తి కావస్తుందని అన్నారు. సోమవారం నాటికి నిర్మల్ జిల్లాలో మొత్తం రూ.260.80 కోట్ల రైతు భరోసా నిధులు విజయవంతంగా రైతుల ఖాతాల్లో జమ అయ్యాయన్నారు. జిల్లాలో ఉన్న మొత్తం 1,86,400 మంది రైతుల్లో 1,85,116 మంది ఖాతాల్లోకి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ ద్వారా నిధులు చేరాయని వివరించారు. మిగిలిన అతి కొద్దిమంది రైతులకు త్వరలోనే నిధులు జమ కానున్నట్లు తెలిపారు. రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం ఈ పథకం లక్ష్యమని పేర్కొన్నారు. పెట్టుబడి భారం తగ్గడం వల్ల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని పేర్కొన్నారు. చివరి గుంట భూమి వరకు రైతులకు రైతు భరోసా అందించడమే ప్రభుత్వ ధ్యేయం అని కలెక్టర్ స్పష్టంచేశారు. పంట పనుల ప్రారంభానికి ముందే నిధులు జమ కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కలెక్టర్ తెలిపారు.



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

# మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై విద్యార్థుల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పేర్కొన్నారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన వారోత్సవాల భాగంగా సోమవారం పట్టణంలోని ఈద్గా ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, యువత మత్తుకు బానిసలు కాకుండా ఉన్నత చదువులు చదివి, దేశ అభివృద్ధిలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. పదవ తరగతి ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో అదనపు కలెక్టర్ మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, సిడిపివోలు నాగమణి, సరిత, ఎసిఎంఓ శివాజీ, ప్రధానోపాధ్యాయులు తుకారాం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం నిర్వహించిన ఒలింపిక్ డే రన్ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది.

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : స్థానిక ఎన్టీఆర్ స్టేడియం నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ పాల్గొని, జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఎన్టీఆర్ స్టేడియం నుంచి ఆర్డీవో కార్యాలయం వరకు, అక్కడి నుంచి తిరిగి స్టేడియం వరకు ఈ ర్యాలీ సాగింది ఒలింపిక్ డేను పురస్కరించుకొని నిర్వహించిన ఈ రన్‌లో విద్యార్థులు, క్రీడాకారులు, యువతీయువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్ఫూర్తిదాయకంగా ప్రదర్శన ఇచ్చారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ



ప్రాంతాలలో క్రీడలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, ఎసిజిఈ పరమేశ్వర్, మాజీ మున్సిపల్ చైర్మన్ గంద్రత్ ఈశ్వర్, ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, పెటా ప్రెసిడెంట్ భూక్యా రమేష్, సెక్రటరీ భోజన్న, ఎంఈఓ నాగేశ్వర్ రావు, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సి.బి.ఐ విచారణకు డిమాండ్ చేశారు అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ కాళేశ్వరం అవినీతిపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో పాటు, బిజెపి కేంద్ర, రాష్ట్ర పార్టీలు ఒకటే స్టాండ్ పై ఉన్నాయని, ఈ విషయాన్ని వక్రీకరించి టిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తో పాటు, ఇతర టిఆర్ఎస్ నేతలు తప్పుతో పట్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు శంకర్... కాళేశ్వరం ప్రాజెక్టుపై ముమ్మాటికి అవినీతి జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి తో పాటు, మంత్రులు ప్రకటిస్తున్న లోతైన విచారణ జరగడంలేదని అన్నారు.. లక్షల కోట్ల అవినీతి జరిగిన కాళేశ్వరం ప్రాజెక్టు పై సిబిఐ విచారణ కోరితే టిఆర్ఎస్ నేతల అవినీతి బాగోతం అంతా బయటపడుతుందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ గారు పేర్కొన్నారు.. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద్ జ్యోతి రెడ్డి .కరుణాకర్ రెడ్డి. రఘుపతి. మయూర్ చంద్ర కృష్ణ యాదవ్ .రాజు. సన్నీ. బోమారెడ్డి. తదితరులు పాల్గొన్నారు



మీడియా సమావేశం లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

# వర్షాకాలం నేపథ్యంలో డయేరియా కేసులు పెరిగే అవకాశం ఉన్నందున, ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అతిసార వ్యాధి నిరోధక అవగాహనా కార్యక్రమంపై ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆహార, నీరు, పారిశుధ్య విషయాల్లో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని, పట్టాన, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈనెల 16వ తేదీ నుంచి జూలై 31 వరకు ఇంటెన్సిఫైడ్ డయేరియల్ కంట్రోల్ ఫోర్ట్‌నైట్ (ఐడీసీఎఫ్) కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని సూచించించారు. 5 ఏళ్ల లోపు చిన్నారుల్లో నీళ్ల విరేచనాల నివారణ లక్ష్యంగా 45 రోజులపాటు అవగాహనా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. జిల్లాలో 1,88,929 కుటుంబాలలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సర్వేలో నిర్వహించి 73,715 మంది చిన్నారులను గుర్తించడం జరిగిందని తెలిపారు. ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని సూచించారు. అంగన్వాడీలు, పాఠశాలలు, వసతి గృహాలలో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వర్షాకాలంలో డయేరియా ప్రభావం అధికంగా ఉండే కారణంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ మాత్రలను పంపిణి చేయాలనీ ఆదేశించారు. ఇటుక బట్టీలు, గిరిజన తండాలు, సంచార జాతుల నివాస ప్రాంతాల్లో మొబైల్ వాహనాల ద్వారా వైద్యసేవలు అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఎంహెచ్ఓ డా.రాజేందర్, ఆర్డీఓ రత్నకల్యాణి, ఐసీడీఎస్, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్డీఓగా రామ్మోహన్ బాధ్యతల స్వీకరణ



జన్నారం : అమృత్ తెలంగాణ: జన్నారం ఫారెస్ట్ డివిజన్ ఆఫీసర్ రామ్మోహన్ సోమవారం ఎఫ్డిఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. తాళ్ల పేట, ఇంధన్పల్లి ఎస్ఆర్వోలు సుష్మారావు, కారం శ్రీనివాస్, అటవీ అధికారులు ఆయనను కలిసి అభినందించారు. పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. సందర్భంగా రామ్మోహన్ మాట్లాడుతూ.. అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు కూడా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ లు ఎఫ్బి వోలు పాల్గొన్నారు.


# ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు సాధ్యం




జన్నారం :అమృత్ తెలంగాణ: ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు పెరుగుతాయని మండల ఏపీఓ రవీందర్ అన్నారు. సోమవారం మండలంలో జల శక్తి అభియాన్ కేంద్ర మంత్రిత్వ శాఖ సెంట్రల్ టీం మండలంలో చేపట్టిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన 71 పనులను జలశక్తి అభియాన్ ద్వారా సెంట్రల్ టీం శాస్త్రవేత్త కే. రాంబాబు పరిశీలించారు. వ్యక్తిగత సామాజిక ఇంకుడు గుంతలు, ఫారం పాండ్స్, కుంటలు, రూట్ ఆఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న జల శక్తి అభియాన్ పనులను సూచించారు. రాంపూర్, తిమ్మాపూర్, సింగరాయపేట, చింతగూడ, మల్యాల, పొనకల్, బాదంపల్లి, మురిమడుగు, వెంకటాపూర్, కలమడుగు, మొర్రిగూడ, ఇంధన్ పల్లి, కామన్ పల్లి, కిష్టాపూర్,

కవ్వాల్ పరిశీలించడం జరిగింది, జిల్లా కార్యాలయ సిబ్బంది, సత్యనారాయణ, సదానందం, జన్నారం ఎంపీడీవో ఉమర్ షరీఫ్, ఈసీ విలాస్, టి ఏ, ఎఫ్ ఏ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఫిర్యాదుల్ని స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి నిర్మల్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి వెంటనే పిర్యాదు దారుల ముందే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ల ద్వారా బాధితులకు చట్టపరంగా అందాల్సిన సహాయాన్ని అందిస్తూ వారి సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులను ఇప్పటి వరకు ఎన్ని పరిష్కారం అయ్యాయని మరియు పెండింగ్ పిర్యాదుల పురోగతిని గురించి నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్ తో చర్చించటం జరిగింది. ఈ కార్యక్రమం లో నిర్మల్ ఏఎస్పి రాజేష్ మీన ఐపిఎస్,పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్, డి సి ఆర్ బి ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలన మనందరి బాధ్యత

హుస్నాబాద్ : అమృత్ తెలంగాణ: మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని హుస్నాబాద్ ఏసిపి సదానందం అన్నారు. యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ వారోత్సవాల సందర్భంగా సోమవారం హుస్నాబాద్ జిల్లా పరిషత్ హై స్కూల్ , జూనియర్ కాలేజ్ లో హుస్నాబాద్ ఏసిపి సదానందం, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్, విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. యువత ఎంతో బంగారు భవిష్యత్తు ఉందన్నారు. కొంతమంది చెడు మార్గాల వైపు ఆకర్షితులవుతున్నారని మత్తుకు అలవాటు పడి గంజాయి అలవాటు చేసుకుని జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అన్నారు.

గంజాయి ఇతర మత్తు పదార్థాలు



సేవించేవారు వారి మానసిక స్థితిని కోల్పోయి నేరాలు చేసే అవకాశం ఉంటుందన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు మానవుల ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతాయని, నరాలు గుండె సహా ప్రధాన అవయవాలు దెబ్బతినే అవకాశం ఉన్నదని తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో మారకద్రవ్యాల విషయములో మారకద్రవ్యాలకు యువతను దూరంగా ఉంచాలని అన్నారు. డ్రగ్ రహిత తెలంగాణ సమాజం కొరకు అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ మహేష్, స్కూల్ హెడ్మాస్టర్ వాసుదేవ రెడ్డి, కాలేజ్ ప్రిన్సిపల్ ఎస్ రాజు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడితో 2000 సార్లు ఫోన్‌లో మాట్లాడిన భార్య.. పెళ్లయిన నెలకే భర్త హత్య

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన ఓ ప్రైవేటు సర్వేయర్ దారుణ హత్యకు గురయ్యాడు. పెళ్లయిన నెల రోజులకే ఈ ఘోరం జరగడం, దీని వెనుక భార్య, ఆమె తల్లి, ప్రియుడి హస్తం ఉన్నట్లు తెలియరావడం తీవ్ర కలకలం రేపుతోంది. వివరాల్లోకి వెళితే.. జోగుళాంబ గద్వాల జిల్లాకు చెందిన తేజేశ్వర్ (32) ప్రయివేటు సర్వేయర్‌గా పనిచేస్తున్నాడు. అతనికి ఈ ఏడాది ఫిబ్రవరి 13న ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలుకు చెందిన ఐశ్వర్యతో వివాహం నిశ్చయమైంది. అయితే, పెళ్లికి కేవలం ఐదు రోజుల ముందు ఐశ్వర్య అదృశ్యమవడం కలకలం రేపింది. కర్నూలులోని ఓ ప్రముఖ బ్యాంకులో పనిచేసే ఉద్యోగితో ఆమెకు సంబంధం ఉందని, అతనితోనే వెళ్లిపోయి ఉంటుందని అందరూ భావించారు.

కానీ, ఫిబ్రవరి 16న ఐశ్వర్య తిరిగి ఇంటికి వచ్చి, తేజేశ్వర్‌తో ఫోన్‌లో మాట్లాడింది. తనకు ఎవరితోనూ ప్రేమ వ్యవహారం లేదని, కట్నం కోసం తల్లి పడుతున్న ఇబ్బందులు చూడలేక స్నేహితురాలి ఇంటికి వెళ్లానని చెప్పింది. “నువ్వంటే నాకు చాలా ఇష్టం” అంటూ కన్నీళ్లు పెట్టుకోవడంతో తేజేశ్వర్ ఆమె మాటలు నమ్మాడు. తల్లిదండ్రులు వద్దంటున్నా వారిని ఒప్పించి, మే 18న ఐశ్వర్యను వివాహం చేసుకున్నాడు.

పెళ్లయిన రెండో రోజు నుంచే తేజేశ్వర్, ఐశ్వర్య మధ్య మనస్పర్థలు మొదలయ్యాయి. ఐశ్వర్య భర్తను పట్టించుకోకుండా నిత్యం ఫోన్‌లో మాట్లాడుతూ ఉండేది. ఈ క్రమంలో జూన్ 17న తేజేశ్వర్ అదృశ్యమయ్యాడు. ఆందోళన చెందిన అతని సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. గాలింపు చర్యలు చేపట్టిన పోలీసులకు ఆంధ్రప్రదేశ్‌లోని పాణ్యం సమీపంలో సుగాలిమెట్టు వద్ద తేజేశ్వర్ మృతదేహం లభ్యమైంది.

తేజేశ్వర్ కుటుంబ సభ్యులు ఐశ్వర్యపై అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు ఆమెను, ఆమె తల్లి సుజాతను అదుపులోకి తీసుకుని విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఐశ్వర్య తల్లి సుజాత కర్నూలులోని ఓ ప్రముఖ బ్యాంకులో స్వీపర్‌గా పనిచేస్తోంది. అదే బ్యాంకుకు చెందిన ఉద్యోగితో సుజాతకు వివాహేతర సంబంధం ఉన్నట్లు తెలిసింది. ఆ తర్వాత ఆ ఉద్యోగి క్రమంగా ఐశ్వర్యతో కూడా సంబంధం ఏర్పరచుకున్నట్లు సమాచారం. తేజేశ్వర్‌తో వివాహం జరిగిన తర్వాత



కూడా ఐశ్వర్య ఆ బ్యాంకు ఉద్యోగితో ఏకంగా 2,000 సార్లు ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు కాల్ డేటా ఆధారంగా గుర్తించారు. తమ సంబంధానికి అడ్డుగా ఉన్న తేజేశ్వర్‌ను తొలగిస్తే, అతని ఆస్తి కూడా దక్కుతుందని భావించి హత్యకు పథకం పన్నినట్లు తెలుస్తోంది.

తేజేశ్వర్‌ను హత్య చేసేందుకు ఆ బ్యాంకు ఉద్యోగి కొందరికి సుపారీ ఇవ్వడమే కాకుండా, తన డ్రైవర్‌ను కూడా వారి వెంట పంపినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. పథకం ప్రకారం, జూన్ 17న కొందరు వ్యక్తులు తేజేశ్వర్‌ను కలిశారు. తాము 10 ఎకరాల పొలం కొంటున్నామని, దానిని సర్వే చేయాలని చెప్పి గద్వాలలో అతడిని కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. మార్గమధ్యంలో కారులోనే తేజేశ్వర్‌పై కత్తులతో దాడి చేసి, గొంతుకోసి అత్యంత దారుణంగా హత్య చేశారు. అనంతరం మృతదేహాన్ని పాణ్యం సమీపంలోని సుగాలిమెట్టు వద్ద పడేసి వెళ్లిపోయారు.

ఈ దారుణ ఘటనలో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న బ్యాంకు ఉద్యోగి ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. పోలీసులు ఐశ్వర్య, ఆమె తల్లి సుజాతను ఇప్పటికే అరెస్టు చేసి విచారణ కొనసాగిస్తున్నారు. ఈ హత్య వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు.

# గ్రామాలలో నిఘానేత్రాలను ఏర్పాటు చేసుకోవాలి

తొగుట :అమృత్ తెలంగాణ: గ్రామాలలో ప్రజలందరు నిఘానేత్రాలను ఏర్పాటు చేసుకోవాలని తొగుట సిఐ ఎస్కే లతీఫ్ అన్నారు. సోమవారం మండలంలోని ఘనపూర్ గ్రామంలో పుల్లగుర్ల నరసింహారెడ్డికి సంబందించిన భువనేశ్వ రి ఫర్టిలైజర్ ముందు నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. తొగుట ఎస్ఐ రవికాంత్ రావు తో కలిసి ప్రారంభించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజలం దరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు రావాలని కోరారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల గ్రామానికి, ఇండ్లకు అనేక సమస్యలకు భద్రత ఉంటుందన్నారు.



నిఘా నేత్రా లు ఉండడంవల్ల దొంగతనాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. దీంతోపాటు గ్రామాల్లో జరిగే నేరాల ను అరికట్టవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీసు అధికారి పరమేశ్వర్, గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

# మంత్రి పదవిపై ఉన్న ధ్యాస రైతుల గోడుపై ఎందుకు లేదు: సీపీఐ(ఎం)

ఇబ్రహీంపట్నం :అమృత్ తెలంగాణ: ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవే కావాలా.? భరోసా రాని రైతుల గోడు పట్టదా అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి సామేల్ ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని పంటలు సాగు చేస్తున్న వారు రైతులు కారా అని నిలదీశారు. ఇంత జరుగుతున్న రైతు భరోసాపై ఎమ్మెల్యే ఎందుకు మౌనం వహిస్తున్నారని మండి పడ్డారు. సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ సునీత రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం మండలంలో సాగు చేస్తున్న రైతులందరికీ రైతు భరోసా తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో రైతులకు అనేక హామీలు ఇచ్చిందన్నారు. వ్యవసాయ పెట్టుబడికి సాయం కింద ఎకరాకు సంవత్సరానికి రూ.15 వేల చొప్పున రైతులకు అందిస్తామని చెప్పిందన్నారు. కానీ ప్రస్తుతం ఎకరాకు రూ.6 వేల మాత్రమే ఇస్తుందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుకు అనుకుని ఉన్న జిల్లాలోని తొమ్మిది మండలాలకు భరోసా ఎందుకు నిలిపివేసిందన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో రైతులకు ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా భరోసా ఇవ్వలేదన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో కూడా ఇబ్రహీంపట్నం మండలంలోని ఏ ఒక్క రైతుకు కూడా



పెట్టుబడి సాయం అందించటం లేదన్నారు. మండలంలో పెద్ద ఎత్తున వరి, కూరగాయలు, ఆకుకూరలు పండ్లు పండిస్తున్నారన్నారు. ప్రభుత్వం రైతులు వ్యవసాయం చేయటం లేదన్న కారణంతో రైతుభరోసా నిలిపివేయటం సమంజసం కాదని, రైతు భరోసా నిలిపివేయటం వల్ల వేలమంది రైతులు నష్టపోతున్నారని చెప్పారు. పెట్టుబడి సాయం కోసం రైతులు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎలాంటి వ్యత్యాసాలు చూడకుండా తక్షణమే అర్హులైన ప్రతి రైతుకు పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు.

# మినీ బ్యాంకులు గా తపాలా కార్యాలయాలు: ఎస్డీఐపీ రామ్మూర్తి

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: ఇంటింటికీ తపాలా పథకాలు అందుబాటు రావాలనేది ప్రభుత్వ లక్ష్యం అని మణుగూరు ఎస్డీఐపీ చింతల రామ్మూర్తి అన్నారు అశ్వారావుపేట ఉప తపాలా కార్యాలయంలో ఎస్పీఎం సాయి అధ్యక్షతన సోమవారం డీసీడీపీ(డాక్ కమ్యూనిటీ ప్రోగ్రాం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా




రామ్మూర్తి మాట్లాడుతూ మారుతున్న ఆధునిక పరిస్థితుల్లో తపాలా కార్యాలయాలు గ్రామాల్లో మినీ బ్యాంకులు గా మారి ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.

# అరగుండు గీయించి.. మురికినీరు తాగించి..




గంజాం:అమృత్ తెలంగాణ: ఒడిశాలో అత్యంత అమానవీయ ఘటన చోటుచేసుకుంది. గోవులను, దూడలను అక్రమంగా తరలిస్తున్నారన్న ఆరోపణలతో దళిత వర్గానికి చెందిన ఇద్దరు వ్యక్తులపై కొందరు వ్యక్తులు దాడి చేసి, వారికి అరగుండు చేయించి, బలవంతంగా మురుగునీరు తాగించారు. ఈ అమానుష సంఘటన గంజాం జిల్లాలో చోటు చేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గంజాం జిల్లా ధారాకోట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఆదివారం హరిపూర్ గ్రామంలో ఒక వ్యక్తి వద్ద నుంచి ఒక ఆవు, రెండు దూడలను కొనుగోలు చేసి స్వగ్రామానికి బయలుదేరారు. మార్గమధ్యలో ఖారిగుమ్మ అనే ప్రాంతానికి చేరుకోగానే, సుమారు ఏడెనిమిది మంది వ్యక్తులు వారిని అడ్డగించారు. పశువులను అక్రమంగా తరలిస్తున్నారంటూ ఆరోపణలు చేశారు.

అలాగే బాధితుల వద్ద నుంచి బలవంతంగా డబ్బులు లాక్కోవడానికి ప్రయత్నించారు. బాధితులు దీనిని ప్రతిఘటించడంతో నిందితులు వారిపై దాడి చేసి తీవ్రంగా కొట్టారు. అంతటితో ఆగకుండా ఆ దుండగులు బాధితులిద్దరికీ అరగుండు గీయించారు. బలవంతంగా వారిద్దరిచేత మురుగు కాలువలోని నీటిని తాగించారు. వీధుల్లో మోకాళ్లపై నడిపించి తీవ్రంగా అవమానించారు. వారి వద్ద నుంచి తప్పించుకున్న బాధితులిద్దరూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులను చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు. ఈ అమానుష ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ధారాకోట పోలీస్ స్టేషన్ అధికారి చంద్రికా స్వయిన్ తెలిపారు.

# కళాశాల అనుబంధ ఎస్టీ బాలురు సతిగృహం మంజూరు చేయండి



అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అనుబంధంగా ఎస్టీ బాలుర వసతి గృహం మంజూరు చేయాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు కళాశాల ప్రిన్సిపాల్ అల్లు అనిత సోమవారం వినతి పత్రం అందించారు. అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల 2013 వ సంవత్సరంలో ప్రారంభం అయినప్పటి నుండి అశ్వారావుపేట,దమ్మపేట మండలాల కు చెందిన విద్యార్థులు ఈ కళాశాల లోనే ఇంటర్మీడియట్ విద్య ను అభ్యసిస్తున్నారు అని, నియోజకవర్గం మొత్తం ఏజన్సీ ప్రాంతం అయినందున కళాశాల లో 90 శాతం గిరిజన విద్యార్థులు చదువు చున్నారు అని, చాలా గ్రామాల నుండి విద్యార్థులు రావడానికి బస్ సౌకర్యం కూడా లేదు అని,అనేక పర్యాయాలు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలం అధికారిని కలిసి ఎస్టీ బాయ్స్ హాస్టల్ అవసరం గూర్చి విన్నవించామని వినతి పత్రంలో పేర్కొన్నారు. అయినప్పటికీ గిరిజన విద్యార్థులకు హాస్టల్ మంజూరు కాలేదని అన్నారు.

ఈ ప్రాంతములో నాలుగు ఎస్టీ బాలుర ఆశ్రమ స్కూల్స్ నుండి సుమారు 250 నుండి 300 మంది గిరిజన విద్యార్థులు 10 వ తరగతి ఉత్తీర్ణులై ఇంటర్మీడియట్ విద్య కొరకు వస్తున్నారు. ఇంటర్మీడియట్ లో జాయినింగ్ అయిన తరువాత వీరికి హాస్టల్ వసతి లేనందున వీరు ఇంటర్మీడియట్ విద్యను మధ్యలోనే నిలిపివేయడంతో ఉన్నత విద్యను పొందలేక పోతున్నారని తెలిపారు. కావున గిరిజన విద్యార్థుల యందు దయ ఉంచి అశ్వారావుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు గిరిజన బాలుర వసతి గృహమును మంజూరు చేయించాలని కోరారు.

ఈ కళాశాలలో చదువుకు నే ఎస్సీ విద్యార్థులకు బాలుర హాస్టల్ అశ్వారావుపేట లోని రింగ్ రోడ్డు ప్రభుత్వ పాత ఆసుపత్రి దగ్గరఉన్నది.అది కళాశాలకు దూరంగా ఉన్నందున ఆ హాస్టల్ ప్రాంగణంలో కొన్ని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ఉన్నదని మా దృష్టికి వచ్చినది మరియు విద్యార్థులు అక్కడి నుండి జూనియర్ కళాశాలకు రావడానికి ఇబ్బందులు పడుచున్నారు.

ఈ కళాశాల కు అనుబంధంగా గిరిజన బాలుర హాస్టల్ ను ఈ కళాశాల కు దగ్గరలో మంజూరి చేసినట్లయితే మన కళాశాలలో విద్యార్థుల అడ్మిషన్స్ పెరగడం తో పాటుగా కళాశాల పబ్లిక్ పరీక్షల ఫలితాలు కూడా పెరగటానికి అవకాశం ఉంటుందని అన్నారు.కావున ఈ జూనియర్ కళాశాలకు గిరిజన బాలుర వసతి గృహమును మంజూరు చేయించాలని కోరారు.

# విద్యాసంస్థలను నిరంతరం సందర్శించాలి



నల్లగొండ : అమృత్ తెలంగాణ: మండల ప్రత్యేక అధికారులు వారి పరిధిలోని విద్యా సంస్థలు, హాస్టళ్లను నిరంతరం సందర్శించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. పాఠశాలల్లో ఎక్కడ వాన నీరు, మురికి నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎక్కడైనా నీరు నిల్వ ఉంటే జెసిబి ని ఏర్పాటు చేసి నీటిని బయటకు పంపే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమ్మిళిత సమావేశంలో ఆమె మాట్లాడుతూ పరిశుభ్రత లోపం కారణంగా విద్యార్థులు అనారోగ్యానికి గురి కాకుండా చూడాలని, అందువల్ల మండలాల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు వారి మండలంలోని అన్ని పాఠశాలలను తనిఖీ చేయాలని, ముఖ్యంగా పాఠశాల ఆవరణలో ముళ్ళ పొదలు, చెత్తాచెదారం లేకుండా చూడాలన్నారు. ఎక్కడైనా ప్రభుత్వ భవనాలు వృధాగా కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లయితే గుర్తించి వాటివల్ల ఎలాంటి ప్రమాదం జరగకుండా కూలగొట్టాలని చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ– 2025 పోస్టర్‌ను ఆవిష్కరించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, తదితర అన్ని అంశాల పట్ల అవగాహన కల్పించాలని చెప్పారు . ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులన్నింటిని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, జాప్యం లేకుండా ఫిర్యాదులు పరిష్కరిస్తే లబ్ధిదారులకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రజావాణిలో మొత్తం 129 దరఖాస్తులు రాగా, అందులో జిల్లా అధికారులకు 57, రెవెన్యూ శాఖకు సంబంధించి 72 దరఖాస్తులు వచ్చాయి. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్ ,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి ,జెడ్ పీ ఇన్చార్జి సీఈఓ శ్రీనివాస రావు, ఆర్డీఓ వై అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రైతు భరోసా. 678 కోట్లు రైతుల ఖాతాల్లో జమ

రైతు భరోసా లో భాగంగా నల్గొండ జిల్లాలో సోమవారం వరకు 5 లక్షల 12 వేల మంది రైతులకు, 678 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు రైతు భరోసా" లో భాగంగా రైతుల సాగు పెట్టుబడికై రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం తొమ్మిది వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను విజయవంతంగా రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకుని ఈ నెల 24 న రాష్ట్ర సచివాలయం వద్ద నిర్వహిస్తున్న రైతు సదస్సు కార్యక్రమాన్ని జిల్లాలోని 93 రైతు వేదికల ద్వారా ప్రత్యక్షంగా వీక్షించే ఏర్పాట్లు చేసినట్లు . ఆమె తెలిపారు. మంగళవారం సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు, ఇతర మంత్రులు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు ఈ రైతు సదస్సు కార్యక్రమంలో పాల్గొంటారని, అంతేకాక రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి మాట్లాడతారని, అందువల్ల జిల్లాలోని 93 రైతు వేదికల పరిధిలోని రైతులు సాయంత్రం 4 గంటలకే సంబంధిత రైతు వేదికలలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు గాను ప్రతి రైతు వేదికకు ఒక నోడల్ అధికారిని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

అశ్వారావుపేట : అమృత్ తెలంగాణ: స్థానిక సమస్యలు పరిష్కరించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాంతారావు,నియోజక వర్గం ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు ఇచ్చిన పిలుపు మేరకు పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన చేపట్టారు. మున్సిపాల్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నా లో వీధి లైట్లు వెలిగించాలని, మంచినీటి సరఫరా చేయాలని,పారిశుధ్యం పనులు చేపట్టాలని మున్సిపాలిటీ సిబ్బందికి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎంపీపీ మాజీ అద్యక్షులు జల్లిపల్లి శ్రీరామమూర్తి. మహిళా నాయకురాలు వగ్గెల పూజ, అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్,టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, పేరాయిగూడెం అధ్యక్షులు బజారయ్య,మందపాటి రాజమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్లాక్ లింగరీలో శర్మా గాళ్ దుమారం



నేహా శర్మ పరిచయం అవసరం లేదు. రామ్ చరణ్ చిరుత చిత్రంతో కథానాయికగా ఆరంగేట్రం చేసిన ఈ బ్యూటీ ఆ తర్వాత తెలుగులో నటించలేదు. మొదటి సినిమాతోనే రామ్ చరణ్ తో ప్రేమలో పడిందని అందువల్ల తనకు తిరిగి ఇక్కడ అవకాశాలు రాలేదని కూడా అప్పట్లో ప్రచారమైంది. ఇటీవల తానాజీ లాంటి బ్లాక్ బస్టర్ లో నటించింది నేహాశర్మ. ఆ తర్వాత వరుసగా భారీ చిత్రాలకు కమిటైంది. అంతకుమించి వరుస ఫోటోషూట్లతో అభిమానులను కట్టి పడేస్తోంది. తాజాగా నేహాశర్మ ఇన్నర్ అందాల కవ్వింపు హాట్ టాపిక్ గా మారింది. బ్లాక్ బాడీకాన్ కటౌట్ డ్రెస్ లో నడుము అందాలను ప్రదర్శిస్తుంటే యూత్ గుండెల్లో గుబులు రేగుతోంది. నేహా టూ హాట్ గా కనిపిస్తోంది. క్రూక్– క్యా సూపర్ కూల్ హై హమ్– యమ్లా పగ్లా దీవానా 2– తాన్హాజీ సహా మరిన్ని హిందీ చిత్రాలలో నటించిన అందాల సుందరి నేహా శర్మ కు హాటెస్ట్ గాళ్ గా ఉన్న గుర్తింపు పెద్ద ప్లస్. ఈ గుర్తింపే అవకాశాలు తెస్తోంది. 34 ఏళ్ల ఈ బ్యూటీ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. దాదాపు 14.8 మిలియన్ల మంది అనుచరులకు నిరంతర ఫోటోషూట్లతో ట్రీటిస్తోంది. టూపీస్ దుస్తులతో దుమారం రేపడం.. మినీ టాప్ లు.. బాడీ–హగ్గింగ్ స్కర్ట్ లతో ఊరించడం.. బికినీలతో హీటెక్కించడం నేహాకు కొత్తేమీ కాదు. అందమైన నెక్ లైన్ పుష్కలమైన స్కర్ట్ లో టోన్డ్ మిడ్ రిఫ్ ను ఆవిష్కరిస్తుంది.

శర్మ సిస్టర్స్ సందడే వేరు!


శర్మ సిస్టర్స్ ని విడి విడిగా చూడడం చాలా అరుదు. జిమ్ కి వెళ్లినా .. పబ్ కి వెళ్లినా .. మార్కెట్ కి వెళ్లినా లేదా ఇంట్లో సరదాగా సమయాన్ని గడిపినా.. ఒకరితో ఒకరు కలిసి ఎంతో ఫన్ ని క్రియేట్ చేస్తుంటారు. తన సోదరి నేహాశర్మతో కలిసి ఐషా శర్మ నిరంతర ఫోటోషూట్ల గురించి ప్రత్యేకించి చెప్పాల్సిన పని లేదు.నేహా ఫిట్నెస్ ఫ్రీక్. నిరంతరం తన సోదరితో జిమ్ కి వెళుతుంది. అభిమానులందరినీ ప్రేరేపిస్తుంది. ఓవైపు సినిమాల్లో వెబ్ సిరీస్ లలో నటిస్తూనే సిస్టర్స్ ఓటీటీలోనూ ప్రయోగాలు చేస్తున్నారు.

# నడుము నాభి అందాలు చూపిస్తూ రెచ్చగొడుతోంది



బాలకృష్ణ రూలర్ సినిమాతో పాటు పలు తెలుగు మరియు ఇతర భాష చిత్రాల్లో నటించిన ముద్దుగుమ్మ వేదిక ప్రస్తుతం సోషల్ మీడియాలో ఇలా సందడి చేస్తోంది. సినిమాల్లో ఆఫర్స్ తక్కువ వస్తున్న కూడా సోషల్ మీడియా ద్వారా ఈ ముద్దుగుమ్మ తన అందాల ఆరబోతతో ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఇలా నడుము నాభి అందాలని చూపిస్తూ కుర్రకారుకు మతి పోగొట్టే విధంగా ముద్దుగుమ్మ వేదిక ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రస్తుతం ఈ అమ్మడు ఒకటి రెండు సినిమాల్లో నటిస్తున్నప్పటికీ వాటి వల్ల ఎంత వరకు ప్రయోజనం ఉంటుందో అనేది క్లారిటీ లేదు. అయినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఈమె రెగ్యులర్ గా నాభి నడుము అందాలను చూపించడంతో కుర్రకారు మతి పోగొడుతోంది. అందమైన వేదిక ఇండస్ట్రీలో అడుగు పెట్టి చాలా సంవత్సరాలు అయినా ఇప్పటికి కూడా కొత్త హీరోయిన్ మాదిరిగా నాజూకు అందాలతో నడుము అందాలతో కుర్ర కారు మతి పోగొట్టుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. టాలీవుడ్ యంగ్ హీరోలు కాస్త ఈమె వైపు చూస్తే బాగుంటుందని.. తప్పకుండా యంగ్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా ఈమె మారే అవకాశం ఉంటుంది అంటూ నేటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. బాలకృష్ణ తో సినిమా చేసిన తర్వాత తెలుగులో కొన్ని ఆఫర్స్ వచ్చినా కూడా సున్నితంగా తిరస్కరించిందట ఈ అమ్మడు స్టార్ హీరోలకు జోడిగా నటించేందుకు ఆశపడుతోంది. ఇలాంటి అందాల ఆరబోత చేస్తే ఇప్పుడు కాకుండా మరి కొన్నాళ్లకైనా తప్పకుండా యంగ్ స్టార్ హీరోలకు ఈమె వాంటెడ్ హీరోయిన్ గా నిలుస్తుందేమో చూడాలి.

# ఎంతకాలానికి పెళ్లి.. పిల్లల గురించి క్లారిటీగా మాట్లాడింది




గ్లామర్ ప్రపంచంలో హీరోయిన్ల ఆయుష్షు చాలా తక్కువగా చెబుతుంటారు. అయితే.. అలాంటి లెక్కల్ని తప్పుగా తేల్చేసిన బ్యూటీలు ఈ మధ్యన ఎక్కువ అవుతున్నారు. ఇండస్ట్రీకి వచ్చి.. ఒక వెలుగు వెలిగి.. అంతలోనే కనిపించకుండాపోయిన భామలకు భిన్నంగా ఏళ్లకు ఏళ్లు కంటిన్యూ అవుతున్న వారిలో మిల్కీ బ్యూటీ తమన్నా ఒకరు. అప్పుడు ఇప్పుడు మిల్కీ బ్యూటీ అన్నంతనే గుర్తుకు వచ్చే తమన్నా భాటియా.. పదమూడేళ్ల చిరు ప్రాయం నుంచే సినిమాల్లో నటిస్తోంది. ఇప్పుడు ఆమె వయసు 32 ఏళ్లపైనే. గ్లామర్ ప్రపంచంలో ఇంతకాలం కంటిన్యూ అవుతున్న అతి కొద్ది బ్యూటీల్లో తమన్నా ఒకరు. మిగిలిన హీరోయిన్ల మాదిరి గాసిప్స్ తన మీద రాకుండా ఆమె జాగ్రత్తలు తీసుకుంటుందని చెబుతారు. థర్టీకి దగ్గరకు వచ్చేసరికి హీరోయిన్లు పెళ్లిళ్లు చేసుకొని.. కాస్తంత గ్యాప్ ఇచ్చి సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయటం ఈ మధ్యన చూస్తున్నాం. కానీ.. తమన్నా మాత్రం పెళ్లి ముచ్చటే తీసుకురాదు. అలాంటి ఆమె తాజాగా తన తీరుకు భిన్నమైన మాటల్ని చెప్పుకొచ్చింది. తాను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పింది. పెళ్లికి సంబంధించిన ప్రస్తావనతో ఆపని ఆమె.. పిల్లల్ని కనాలనికూడా అనుకుంటున్నట్లు చెప్పి ఆశ్చర్యానికి గురి చేసింది. ఎందుకంటే.. పెళ్లి.. పిల్లల విషయాల్ని మాట్లాడేందుకు మక్కువ చూపని ఆమె.. ఇప్పుడు అందుకు భిన్నంగా ఒక్కసారిగా పెళ్లి.. పిల్లల్ని కనే విషయాన్ని తేల్చి చెప్పిన వైనం చూస్తే.. పెళ్లికి సంబంధించిన శుభవార్త త్వరలో షేర్ చేసుకోనుందా? అన్న సందేహం కలుగక మానదు.




# ఫ్రీజర్ లోంచి బయటపడి బతికిపోయింది....!



కోల్డ్ స్టోరేజ్ గొడౌన్ (ఫ్రీజర్) లో లాక్ అయిపోయిన ఒక అందమైన అమ్మాయి బతుకు పోరాటం నేపథ్యంలో 'మిలీ' అనే ఇంట్రెస్టింగ్ సినిమా త్వరలో విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెలిసిందే. నిజఘటనల ఆధారంగా రూపొందించిన చిత్రమిదని మేకర్స్ చెబుతున్నారు. చలికి గడ్డకట్టిపోయే సన్నివేశంలో జాన్వీ కపూర్ ఎలాంటి పోరాటం సాగిస్తోందో ఇంతకుముందే ట్రైలర్ లో వీక్షించాం. గగుర్పొడిచే థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో మిలీ ట్రైలర్ ఆద్యంతం రక్తి కట్టించింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com